తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ బుధవారం 02 - 09 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 5

# నంది ఎవరో..పంది ఎవరో ప్రజలకు తెలుసు

## మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి



**హామీలు అమలు చేయమంటే గాడిదలా తన్నుతున్న రేవంత్‌రెడ్డి**

**కేసీఆర్, కేటీఆర్‌ను తిట్టడం తప్ప మూడేళ్లలో చేసిందేమీ లేదు**

**ప్రజలు దుమ్మెత్తిపోస్తుండటంతోనే మురికి భాష మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి**

**రేవంత్‌రెడ్డి నందిని అని భావిస్తే ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ గెలవాలి**

ప్రజావారధి/మోత్కూరు

తెలంగాణ ప్రజలకు నంది ఎవరో.. పంది ఎవరో తెలిసిపోయిందని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. మంగళవారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో నంది పాలన ఎవరు చేశారో, పంది పాలన ఎవరు చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రజా సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని రేసు గుర్రంలా పరుగులు పెట్టించారన్నారు. పందిలా పొర్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిని దివాళా తీయిస్తున్నారని, ఇచ్చిన హామీలు అమలు చేయాలని అడిగితే గాడిదలా తన్నుతున్నది ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. హైడ్రా, 22ఏ, మూసీ ప్రక్షాళన పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజల ఇళ్లను కూల్చడంతో పాటు వారి ఆస్తులను కొల్లగొడుతున్నారని ఆరోపించారు. గాడిదలా గర్జిస్తూ పందిలా మురికి భాష మాట్లాడటం తప్ప మూడేళ్లలో సీఎం రేవంత్ రెడ్డి చేసిందేమిటని ప్రశ్నించారు. ప్రజలు దుమ్మెత్తిపోస్తుండటంతో మూడేళ్ల కాలంలో చేసిందేమీ లేక రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్‌లో కేసీఆర్, కేటీఆర్‌పై చిల్లర మాటలు మాట్లాడుతున్నారన్నారు. కాళేశ్వరంలో నీళ్లున్నా రైతాంగానికి సాగునీరు ఇవ్వకుండా, రైతుబంధు, యూరియా బస్తాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్న గాడిద ఎవరన్నది కూడా రైతులకు తెలుసునన్నారు. నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నేడు రేవంత్‌రెడ్డి గాడిదలా తన్నుతున్నాడన్నారు. రేవంత్‌రెడ్డి పాలన చూశాక పాలిచ్చే బర్రె వదులుకుని గాడిదకు గడ్డి వేశామని ప్రజలకు అర్థమైందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నందిని అని భావిస్తే దమ్ముంటే ప్రభుత్వాన్ని రద్దు చేసి ఎన్నికల్లో గెలిచి మాట్లాడాలన్నారు. గాడిద బుద్ధితోనే హైడ్రా తెచ్చి హైదరాబాద్‌లో ప్రజలను ఇళ్లను కూల్చివేస్తున్నారన్నారు. స్వంత పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులే రేవంత్‌రెడ్డి పాలనను తిట్టిపోస్తున్నారని, వచ్చే రెండేళ్లలో పదవి ఉంటుందో, పోతుందోనని, చేసేదేం లేక తెలంగాణ జాతిపిత కేసీఆర్‌పై పందిలా మాట్లాడతా, గాడిదలా గర్జిస్తా అంటే చూస్తూ ఊరుకోమని, ప్రతిపక్షంగా అదే భాషతో బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. పంది, గాడిద భాష మార్చుకుని సీఎంగా తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని హితవు పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జంగ శ్రీను, ప్రధానకార్యదర్శి గజ్జి మల్లేష్, రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు కొండా సోంమల్లు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పానుగుల్ల విష్ణుమూర్తి ఆయన వెంట ఉన్నారు.



# ఫోటోగ్రాఫర్‌కు ఆర్థిక సహాయం అందజేత

**ప్రజావారధి/మోత్కూరు**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన తోటి ఫోటోగ్రాఫర్ వహీద్‌కు ఫొటోగ్రాఫర్లు అండగా నిలిచి ఆర్థిక సాయం అందజేశారు. మోత్కూర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం వహీద్‌ను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కోమటి జనార్దన్, ప్రధాన కార్యదర్శి అమరావతి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు గుండు శ్రీను, చీమల వీరస్వామి, పెండెం మహేష్, గొడిశాల రమేష్, ఎండి.అస్లాం, పులకరం వేణు, పందుల ప్రవీణ్, కుటుంబ భరోసా మండల అధ్యక్షుడు ఉప్పల రాజశేఖర్, కూరెళ్ల విష్ణు, తాండ్రాల మహేష్, పెద్ది సాయి, పురుగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్కు మహాధర్నాకు తరలివెళ్లిన ఉపాధ్యాయులు



**ప్రజావారధి/మోత్కూరు**

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన మహాధర్నాకు మంగళవారం మోత్కూరు నుంచి పీఆర్‌టీయూటీఎస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీగా తరలివెళ్లారు. పీఆర్సీ అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాత పింఛన్ అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం మహాధర్నా నిర్వహించామని, ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూటీఎస్ మాసపత్రిక ఉప సంపాదకులు ధర్మారపు వెంకటయ్య, మోత్కూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె వెంకటేశ్వర్లు, పసునూరి సుధాకర్, నాయకులు ఎదుల్ల సుధీర్ రెడ్డి, బత్తిని రామకృష్ణ, గంధం శ్రీనివాసరావు, కడారి నర్సయ్య, వీరవెల్లి ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
బుధవారం
02 - 09 - 2026



# మోత్కూరు గీతకార్మిక సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

ప్రజావారధి/మోత్కూరు



మోత్కూర్ గీత కార్మిక సంఘం (టి 455/హెచ్) ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని ఆ సంఘం ఆవరణలో జిల్లా కోఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ వి.విజయ్ క్రిష్ణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. సంఘంలో 9 డైరెక్టర్ స్థానాలకు గాను 7 జనరల్ స్థానాలతో పాటు 2 మహిళా డైరెక్టర్ స్థానాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత కార్మిక సంఘం భవనంలో ఈ నెల 5, 7, 8 తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. బ్యాలెట్ పద్ధతిన ఓటింగ్ జరుగుతుందని, నామినేషన్ వేసే అభ్యర్థులు ఆధార్ కార్డ్, 2 ఫోటోలు, కుల ధ్రువీకరణ పత్రంతో పాటు రూ.750 నామినేషన్ ఫీజ్ చెల్లించాలనా&న్నరు. 9న నామినేషన్ల పరిశీలన, 10న నామినేషన్ల ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం 5 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థులను ప్రకటించి గుర్తులు కేటాయిస్తామని తెలిపారు. 15న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి అనంతరం ఓట్ల లెక్కింపు చేసి ఫలితాలు ప్రకటిస్తామన్నారు. ఒకవేళ 9 డైరెక్టర్ స్థానాలకు 9 మంది అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేస్తే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తామని చెప్పారు. మున్సిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో ఎన్నికల నోటిఫికేషన్, సభ్యత్వ లిస్టు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

# ఈనెల 12న టీఎంజేఎఫ్ మూడో రాష్ట్ర మహాసభలు

- తిరుమలగిరిలో కరపత్రికల ఆవిష్కరణ
- టీఎంజేఎఫ్ మండల కమిటీ ప్రకటన

ప్రజావారధి/తిరుమలగిరి




తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) మూడవ రాష్ట్ర మహాసభలను ఈ నెల 12న హైదరాబాద్ కోఠిలోని బీసీసీఈ భవన్‌లో నిర్వహించనున్నట్లు టీఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు కళాశ్రీ ప్రవీణ్ తెలిపారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తాలో మంగళవారం మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, గౌరవం, భద్రత కోసం టీఎంజేఎఫ్ నిరంతరం పోరాడుతోందన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రజల గొంతుకు స్వేచ్ఛతో పాటు జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. టీఎంజేఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం తిరుమలగిరి మండల టీఎంజేఎఫ్ కమిటీని ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా బాకీ శ్రీనివాస్ మాదిగ, కార్యదర్శిగా నిర్మాళ్ల బాలకిష్ణ ఎంపికయ్యారు. టీఎంజేఎఫ్ ఉద్యమానికి సీనియర్ జర్నలిస్టు చొల్లేటి రాములు మద్దతు ప్రకటించారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
02 - 09 - 2026

# దళితబంధు ఖాతాలపై ఫ్రీజింగ్ ఎత్తేయాలి

## దళితబంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బుశిపాక గణేష్

- మరో రూ.7 లక్షలు కూడా విడుదల చేసి ఉపాధి కల్పించాలి
- ఓయూలో దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో నిరసన

ప్రజావారధి/మోత్కూరు

రెండో విడద దళితబంధు లబ్దిదారుల ఖాతాలపై వెంటనే ఫ్రీజింగ్ ఎత్తేయాలని దళితబంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ బుశిపాక గణేష్ మాదిగ డిమాండ్ చేశారు. రెండో విడద దళితబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ దళితబంధు సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రెండో విడద దళితబంధు పథకంలో తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో 254 మంది లబ్దిదారులను ఎంపిక చేశారని, రూ.10 లక్షల్లో ఒక్కో లబ్దిదారుని ఖాతాలో రూ.3 లక్షల చొప్పున జమ చేశారని తెలిపారు. 2023లో అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఖాతాలను ఫ్రీజింగ్‌లో పెట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా నిధులు విడుదల చేయకపోవడంతో లబ్దిదారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండీ ఉత్తర్వులు జారీ చేసినా ఖాతాలపై పెట్టిన ఫ్రీజింగ్ ఎత్తేయడం లేదని, అంబేద్కర్ అభయహస్తం ద్వారా రూ.12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా హామీ ఇచ్చిందన్నారు. మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్ల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని, దళితబంధు రాకపోగా మరే ఇతర పథకానికి




కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రూ.7 లక్షలు కలిపి దళితబంధు అమలు చేసి దళితులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొంపల్లి నరేష్, దళితబంధు లబ్దిదారులు జిల్లా శివాజీ, జక్కుల గిరిబాబు, ఇటికాల అంజన్న, చేడే సైదులు, బాలెంల నరేందర్, శ్రీరాముల ప్రదీప్, బుశిపాక సంజీవ, బట్ట చిన్నవెంకన్న, మంద విష్ణు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
02 - 09 - 2026

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన



## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు

ప్రజావారధి/మోత్కూరు

ప్రజా పాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రజలకు ఎన్నో పథకాలు అమలవుతున్నాయని కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షుడు రాచకొండ బాలరాజు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఎన్నో మరుపురాని ఘట్టాలు ఉన్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పేదల అభ్యున్నతి కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నారని, ఇప్పటికే రాష్ట్రంలో లక్షల ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతు రుణమాఫీతో అప్పుల బాధ నుంచి రైతులకు ఆర్థిక ఊరట లభించిందని, రైతు భరోసాతో ఎకరాకు రూ.12 వేలు ఇచ్చి పెట్టుబడికి చేయూతనిచ్చారన్నారు. రేషన్‌కార్డులు రాక కొన్నేండ్లుగా ఇబ్బందిపడ్డ పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇస్తున్నామని, గతంలో ఇచ్చే దొడ్డు బియ్యం తినని పేదలకు సన్న బియ్యం ఇస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఇటు మహిళలకు ప్రయోజనంతో పాటు ఆర్టీసికి కూడా ఆదాయం పెరిగిందన్నారు. పేదలు మెరుగైన వైద్యం పొందడానికి ఆరోగ్యశ్రీ పరిమితిని ప్రభుత్వం రూ.10 లక్షలకు పెంచిందన్నారు. పంటలకు మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఇండ్లకు ఉచిత విద్యుత్‌తో పేద, మధ్య తరగతి ప్రజలకు కరెంట్ బిల్లుల బాధ తప్పిందన్నారు. మహిళలను ఆర్థికంగా నిలబెట్టాలన్న లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలకు స్వయం ఉపాధి, వ్యాపారాల కోసం రుణాలు ఇస్తుందన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకరావాలన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.